ChimataMusic.com
Patha Patala Parnasala

# లేత చలిగాలులూ.. దోచుకోరాదురా

చిత్రం: మూడుముళ్ళు (1973)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: రాజన్-నాగేంద్ర

గీత రచయిత: జ్యోతిర్మయి

---

పల్లవి:

లేత చలిగాలులూ.. హోయ్.. దోచుకోరాదురా..

చలి వెలుగు వెన్నెలలు నిను తాకగా తగవురా..ఆ..ఆ..ఆ

లేత చలిగాలులూ.. హోయ్.. దోచుకోలేవులే

మన వలపు వాకిలిని అవి తాకగా లేవులే..ఏ..ఏ..ఏ

ChimataMusic.com

లేత చలిగాలులూ.. హోయ్.. దోచుకోరాదురా

Patha Patala Parnasala

చరణం 1:

అందాల నా కురులతో వింజామరలు వీచనా

అందాల నా కురులతో వింజామరలు వీచనా

రాగం.. భావం.. స్నేహం.. మోహం.. నిన్నే వేడనా

నీ కురుల వీవనలకు నా హృదయమర్పించనా

రూపం.. దీపం.. శిల్పం.. నాట్యం.. నీలో చూడనా

కనుల భాష్పాలు..

ఆ..హో..

కలల భాష్యాలు..

లలలా..లా.. హో.. వలపులా సాగి..

వలలుగా మూగి..

కాలాన్ని బంధించగా

లేత చలిగాలులూ.. హోయ్.. దోచుకోరాదురా
చలివెలుగు వెన్నెలలు నిను తాకగా తగవురా

లేత చలిగాలులూ.. హ హ హ.. దోచుకోలేవులే

<u>చరణం 2:</u>

అధరాల కావ్యాలకు ఆవేశమందించనా
అధరాల కావ్యాలకు ఆవేశమందించనా
వలపే పిలుపై.. వయసే ముడుపై.. నిన్నే చేరనా

మందార ముకుళాలతో పాదాలు పూజించనా
అలనై.. కలనై.. విరినై.. ఝరినై.. నిన్నే కోరనా
హృదయ నాదాల..
ఆ..హా..
మధుర రాగాల..
హా..లలలా
చిగురు సరసాల..
నవ వసంతాల..
విరులెన్నో అందించగా

లేత చలిగాలులూ.. హోయ్.. దోచుకోలేవులే
మన వలపు వాకిలిని అవి తాకగా లేవులే
ఆహా..ఆఆహాహా..హోయ్.. ఊహు..ఊఊహు..హూ

ChimataMusic.com
Patha Patala Parnasala